


# వయస్సు

పై. వి. రామారావు

'మాస్టారూ' అన్న స్వరం విని తల ఎత్తి చూచేను స్టాఫ్‌రూం గుమ్మంవద్ద వైదేహి నిలబడిఉంది తరువాత క్లాసులో ఇవ్వవలసిన లెక్చరును గురించిన ఆలోచనలు అంతటితో ఆపి 'రా అమ్మా' అన్నాను వైదేహి గదిలోనికి వచ్చింది ఎదురుగా నిలబడి కళ్లను క్రిందకు దించింది కొన్నిక్షణాలు మౌనంగా గడిచిపోయేయి

'కూర్చో' అన్నాను ఎదురుగా కూర్చుంది కళ్లు మాత్రం ఇంకా నేలమీద దేనినో వెతుకుతున్నాయి

'ఏమిటమ్మా విశేషం' మౌనాన్ని భంగపరచేను

ఒక్కమారు కళ్లెత్తి చూచి మళ్లీ దింపుకుంది చకితుడనయ్యాను ఆమె కళ్లలో రెండు బరువైన నీటిబొట్లు

'ఏం జరిగిందమ్మా' మళ్లీ నేనే ప్రశ్నించేను

'నన్ను సర్వనాశనం చేసేవరకూ శ్రీధర్ శాంతించడు మాస్టారూ. ఇన్నాళ్లనుండి సాధించిన కక్షతో అతను తృప్తిపడలేదు నాకు మళ్లీ రిజిస్టర్డ్ లెటర్ వ్రాసేడు' గాద్గదిక స్వరంతో పలికింది.

'ఏదమ్మా నన్ను చూడనియ్' అంటూ చెయ్యి ముందుకు చాపేను

'లేదు మాస్టారూ—నేను తీసుకోలేదు త్రిప్పి పంపించేసేను'

'ఏం?' అర్థం కానట్లు చూచేను

'ఇంకెనాళ్లు మాస్టారూ ఇలా నలిగిపోవడం. ఏదో ఒకటి తేలిపోతేనే మంచిది మనసులకూ, బాధ్యతలకూ మధ్యపడి ఎంతకాలం ఇలా క్షోభించగలను?—ఈ భయం నేనున్నంతకాలమూ ఉండేదే' ఏదో నిస్పృహయొక్క నరాకాష్ట ప్రతిధ్వనించింది.

'అందుకని'

'ఏం చెయ్యదలచుకున్నాడో అదే చెయ్యనియ్యండి. రోటిలో తలదూర్చిన తరువాత వెరవడమెందుకూ!'

మ కన్నీటిబొట్లు నా ఎదుట బల్లమీదనున్న ఫలకంమీదపడి నా మీదకు తృళ్లేయి.

'నువ్వు చెప్పే పాఠాల్లో—నీకూ విద్యార్థు ఉండే సంబంధంలో మాకు స్థానమేలేదా?' ఆ అశ్రువులు ప్రశ్నించేయి

'సరేనమ్మా నేను శ్రీధర్‌తో మాట్లాడతాను వ్వేమీ కంగారుపడకు' అంటూ ఆమెకు ధైర్యం ప్పను.

నావద్దకు రావడంలోనే వైదేహి తన అభ్యర్థనను బుచ్చింది నా విద్యార్థినిగా చేరిననాటినుండి నన్ను నిజమైన గురువుగా భావించుతూ ంది అధ్యాపకునిగా రెండు దశాబ్దాల జీవితం చిన నేను ఈ వృత్తిలో ఎంతవరకూ కృత క్యుడ నైనదీ వితర్కించుకుంటే-వైదేహి, శ్రీధర్‌ల టి సమస్యలే సమాధాన మివ్వాలి.

* * *

యూనివర్శిటీ చదువు ముగించి అక్కడే అధ్యా నిగాచేరే అవకాశం లభించినపుడు ఏవేవో హాలు ఉద్రూత లూగేయి నాలో నావనిని ు సామర్థ్యంతో నిర్వహించగలనన్న ధైర్యం ందునుండీ ఉండేది సులభమైనదీ, జీవనంలో ద్దిగా విరామాన్ని ఇచ్చేదీ ఐనందున అధ్యాప వ్యాన్ని అభిలషించేవాడిని చేరిన తరువాత అక వు చేసుకున్న విషయాన్ని విద్యార్థులకు అవగాహ య్యేట్లు చెప్పే రక రకాల విధానాలను అన్వేషించ ంలో కొంతకాలం గడచిపోయింది పైవారినుండి ప్పులు పొందాలనే తాపత్రయం నన్నావహించి ండేది ఆకాలంలో. కొద్దికాలంలో, ఆ మెప్పులకన్నా రుతరమైనది బాధ్యత అనీ పైవారి మెప్పులకన్న ద్యార్థుల మెప్పు పొందినప్పుడే ఆ బాధ్యతను రవేర్చిన వాడిని కాగలనని అనే ఉద్దేశ్యానికి వచ్చేను తే కాలపరిణతిలో ఈ దృక్పథం కూడా మార్పు ందింది జీవితంలో ముఖ్యాతిముఖ్యమైన వరి నామ దశలో ప్రవేశించే విద్యార్థుల వ్యక్తిత్వానికి రవడిపెట్టే బాధ్యత కూడా అధ్యాపకునిదే అన్న ర్ణయానికి వచ్చేను రక రకాల మనస్తత్వాలను య్యాడు నాలుగు సంవత్సరాలలోనూ అర్థం చేసు ని వాటిని సరిదిద్దడమన్నదే ఉపాధ్యాయునికి క్షప్రశ్న

విద్యార్థులందరిపట్లా ఎంత సమభావం ప్రక టిద్దామనుకున్నప్పటికీ కొందరిపట్ల ప్రత్యేకాభి మానం దానంతట అదే కలుగుతుంది ఈ అసం కల్పితభావం అనివార్యమైనది కూడా

అటువంటి వ్యక్తిత్వాలలో వైదేహిది ఒకటి చేరిన మొట్ట మొదట రోజునే ఆమెలో ఏదో ప్రత్యేకత గోచరించింది పాఠాలపట్ల ఆమె చూపే శ్రద్ధ ఆమెపట్ల సదభిప్రాయాన్ని దృఢతరం చేసింది తెలివైన ప్రశ్నలు తీసుకువచ్చి స్టాఫ్ రూంలో చెప్పించుకునేది

ఆమెతోపాటే చేరిన శ్రీధర్ కూడా నా దృష్టిలో పడ్డాడు కాని, వేరొక కోణంలో జీవితాన్ని అతి తేలి కగా గణించే ప్రవర్తన శ్రీధర్‌ది క్లాసులోనూ, బయటా నిర్లక్ష్య ప్రవర్తన, అన్య విషయాలలో జోక్యం కలిగించుకోనడం మొదలైనవి నేను గమ నిస్తూనే ఉండేవాడిని శ్రీమంతుని పుత్రుడు శ్రీధర్

రోజులు గడచేయి. క్రమ క్రమంగా శ్రీధర్ ప్రవర్తనలో మార్పు కన్పించింది క్లాసులకు తరచూ రాసాగేడు గొడవ తగ్గించేడు. అతనిమీద అమ్మా యిల రిపోర్టులు కూడా తగ్గేయి అంతలో వైదే హిలో మార్పు వచ్చింది. క్లాసులకు వస్తున్నా మునపటిలాగు అనుమానాలను నివృత్తి చేసుకో డానికి నా వద్దకు రావడం తగ్గించింది చదువు పట్ల శ్రద్ధ తగ్గినట్లు గ్రహించి కొంచెం బాధ పడ్డాను ఎందుకంటే

వైదేహి తండ్రి బహు సామాన్య కుటుంబీ కుడు, తెలివికల దైనందున ఆమెను కాలేజీలో చేర్పించి బరువుగా నెట్టుకు వస్తున్నాడు సంసార భారాన్ని ఆమె గొప్పగా ఉత్తీర్ణురాలైతే చూచి మురిసిపోదా మని అతని ఆశ అదికాక అతని మేనల్లుడు ఉన్నత ఉద్యలకు విదేశం వెళ్లేడట తిరిగి వచ్చేసరికి అతనికి తగిన అర్ధాంగిగా వైదేహిని తయారు చేయాలని అతని తాపత్రయం.

తరువాత ఒకనాడు క్లాసులోనే పాఠం చెప్తూం డగా చూచేను పాఠం పెడచెవిని పెట్టి ప్రక్క వరుసలో కూర్చున్న శ్రీధర్‌ను చూస్తోంది వైదేహి క్లాసునే మరచినట్లు శ్రీధర్ ఆమెను తదేక ధ్యానతో చూస్తున్నాడు ఇటువంటి సన్నివేశాలతో పరిచయస్తుణ్ణి గనుక వారి కళ్లలోని భావం గ్రహించేను. క్లాసు పూర్తి అవగానే నన్ను వచ్చి చూడమని వైదేహికి చెప్పి పాఠం ముగించేను కొద్దిసేపట్లో వైదేహి వచ్చింది.

'బాగా చదువుతున్నావా ?'

'చదువుతున్నాను మాష్టారూ'

'నేను కొన్ని ప్రశ్నలు వేస్తాను సమాధానం చెప్తావా ?' చకితురాలైనది వైదేహి.

'ఏమిటి మాష్టారూ ! అడగండి'

ఆమె ముఖంలోకి ఒక్కసారి చూచేను నా దృష్టులను తట్టుకొనలేక తడబడి క్రిందకు చూడ సాగింది

'ఈమధ్య నా వద్దకు వచ్చి ప్రశ్నలు వేయడం మానివేశావేం ?'

'ఏంలేదు మాష్టారూ' ..—

'అంటే డౌట్స్ ఏమీ లేవట్టనా ?'

.........

'అన్నీ పూర్తిగానే అర్థం అవుతున్నా యను కుంటాను ?' కొంచెం వ్యంగ్యం ధ్వనింపచేసేను

'........'

'చూడమ్మా, నేనూ నీ తండ్రివంటి వాడినే కదూ !'

'.....' నిశ్శబ్దం.

'అలా భావించడానికి సంశయిస్తే ఇక నువ్వు వెళ్ల వచ్చు' గంభీరంగా అన్నాను

'మాస్టారూ' ఆమె కంఠంలో గాద్గదికత ధ్వనించింది

'నువ్వు చదువుమీద శ్రద్ధ తగ్గించేవు అవునా ? .. మళ్లీ వ్యవధి యివ్వకుండానే 'ఎందుకో గ్రహించగలిగేను కాని నీ నోటనే వినాలని ఉంది'

'అది కాదు మాస్టారూ,'

'ఏది కాదు ఎప్పుడూ శ్రద్ధగా లెక్చరు వినే దానివి ఇటూ అటూ చూడడం నేను గమనించలే దనుకున్నావా ?'

'. . .'

'ఆమాత్రం బాధ్యత నాకు కూడా ఉన్నదమ్మా. నా స్థితిలోనే మీ నాన్నగారుంటే ఎలా బాధపడే వారో చెప్పనా ?'

'మాస్టారూ ! నన్ను క్షమించండి' ఆమె ముఖం వివర్ణమై పోయింది ప్రాణవాయువులేక ప్రాణి పడే బాధను వ్యక్తపరిచింది ఆమె స్థితి

'నీవు చేస్తున్నది తప్పువని అని నీకే తెలుసు నన్నమాట'

అర్థంకానట్లు నన్ను చూసింది

'అందుకే క్షమించమని కూడా అడుగుతున్నావు. అవునా ?'

'మీకు బాధ కలిగించినందుకు క్షమార్పణను కోరుకున్నాను మాస్టారూ' ..

'ఓహో నేనే పొరబడితే నువ్వు నన్ను క్ష—'

'మాస్టారూ'

వ్యథలో కుమిలిపోయింది ఆమె స్వరం.

'నాకు కొంత వ్యవధి యివ్వండి మాస్టారూ. నన్ను నేను వితర్కించుకోనివ్వండి' అభ్యర్థించింది.

'వెళ్లిరా' అన్నాను

కొన్ని రోజులు గడిచేయి వైదేహిలో పూర్వపు గంభీరత వచ్చింది శ్రీధర్ కూడా గంభీరంగానే ఉండేవాడు గంభీరత మానవుని సంస్కరిస్తుంది. ఇంతకుముందు జరిగినది వైదేహిలో కలిగిన తాత్కా లిక సంచలనమే అనుకున్నాను కాని, నా ఊహలను పటాపంచలు చేసింది ఒక సంఘటన

ఆరోజు సాయంత్రం వరండాలో ఒంటరిగా కూర్చుని కాలక్షేపానికి ఏదో పుస్తకం తిరగ వేస్తున్నాను అంతలో ఇంటిముందు రిక్షా ఆగింది. వచ్చిన వ్యక్తి వైదేహి ఆమె లోపలకు వస్తూండ గానే మరొక రిక్షాలో శ్రీధర్ వచ్చేడు

'లోపలకు రావచ్చునా మాస్టారూ' శ్రీధర్ సవినయంగా అడిగేడు ఇద్దరనూ వచ్చి కూర్చో మన్నాను కూర్చున్న తరువాత కొన్ని క్షణాలు మౌనంగా గడిచేయి

'ఏమిటి విశేషం' అన్నాను ఇద్దరూ ఒకరి ముఖం ఒకరు చూచుకుని తలలు దించుకున్నారు. చివరకు శ్రీధర్ పలికేడు

'మీరు గ్రహించిన విషయాన్ని అంగీకరించ డానికి వచ్చేం మాస్టారూ.'

'అంటే'

'సూటిగానే చెప్తున్నాను మాస్టారూ నేనూ వైదేహి ప్రేమించుకున్నాం జీవితాంతము సహ చరులుగా ఉండదలచేం !'

'అవునా, వైదేహి' నేను ప్రశ్నించేను ఆమె గంభీరతలోనే సిగ్గు దొంతరలు దొర్లేయి ఆ మౌనాన్ని అంగీకారంగానే గ్రహించి ప్రశ్నించేను

'ఐతే ఆ విషయం నాతో ప్రస్తావించవలసిన అవసరం ?'

'ఉన్నది మాస్టారూ! మీ ఆశీర్వచనం, సహాయం లేకుండా మా ఆశలు సఫలం కావు మాస్టారూ'—

'శ్రీధర్ ! నాకన్న బాధ్యులైన ఇద్దరు వ్యక్తుల్ని వదలి నా వద్దకు రావడం, అదీ ఇటువంటి విష యంలో ఇది హర్షించరాని పని'

'ఔను మాస్టారూ—మా నాన్నగారూ, వైదేహి నాన్నగారూ ముఖ్య స్థానాలు పొందే ఈ ఘట్టంలో మిమ్మలను ఇరికించడం చాలా ఇదిగా కాని, ఒక్క విషయం మాస్టారూ 'తండ్రియొక్క బాధ్యతలను స్వీకరించిన మీవద్ద ఈ విషయాలను

ప్రస్తావించే పాత్ర్కగాని అర్హతగాని మాకు లేదా?' ..... మౌనం వహించేను ఇంత జటిలమైన ప్రశ్న శ్రీధర్ వేస్తాడని నేను ఎప్పుడూ ఊహించలేదు..

'మమ్మల్ని మీ పిల్లలుగా భావించడానికి సంశయిస్తే . మమ్మల్ని క్షమించండి మే వెళ్తాం' శ్రీధర్ లేచి నిలబడ్డాడు.

శ్రీధర్ రెండేరెండు ప్రశ్నలు వేసేడు ఆ రెంటికీ జవాబు లివ్వలేకపోయే పరిస్థితిలో ఉండిపోయేను మరికొన్ని క్షణాలు మౌనం వహించగలిగితే శ్రీధర్ వెళ్లిపోతాడు తన సమస్యలతో సహా వెళ్లిపోతాడు. ఏకాకిగా తన సమస్యను పరిష్కరించుకోడానికి మార్గాలను అన్వేషిస్తాడు అన్ని పరీక్షలలో లాగు దీనిలో విజయమూ పొందవచ్చు, ఓడిపోనూ వచ్చు. ఓడిపోతే .. రెండు జీవితాలు దుఃఖమయాలవుతాయి తల ఎత్తి చూచేను వైదేహి కూడా దీనంగా చూస్తూ నిలబడడానికి ప్రయత్నిస్తోంది

'కూర్చోండి' అనగలిగేను. ఇద్దరూ కూర్చున్నారు

'నేను చేయగలిగిన దేమిటో చెప్పు శ్రీధర్' నేనే సంభాషణ ప్రారంభించేను.

'మీరు వైదేహి నాన్నగారితో చెప్పి ఒప్పించాలి మాస్టారూ !' అభ్యర్థించేడు.

'ఏం, నువ్వు ప్రయత్నించలేవా ?'

'ప్రయత్నించడానికి అభ్యంతరంలేదు మాస్టారూ కాని, మే మిద్దరం జీవితాలను పరస్పర వ్యతిరేక దృక్పథాలలో చూస్తున్నాం ఒకరినొకరు అర్థం చేసుకోడానికి అవకాశాలు తక్కువ అందుచేత సంఘర్షణకు అవకాశం ఉన్నది'

'ఇన్ని తెలిసినవాడివి సంఘర్షణకు తావు ఇవ్వకుండా నడుచుకోలేవా ?'

'జీవితంలో ముఖ్యాతి ముఖ్యమైన ఘట్టంలో ప్రయోగం చేయలేను మాస్టారూ. జయాపజయాలను దైవాధీనంగా వదలలేను మాస్టారూ' గంభీరమైపోయింది అతని ముఖం

చిలిపి చిలిపిగా జీవితమంటే నిర్లక్ష్యంగా ఒకనాడు ప్రవర్తించిన శ్రీధర్‌లో ఇంత మార్పును తీసుకువచ్చినది . ప్రేమ అని విస్పష్టంగా చెప్పుకున్నాను జీవితాన్ని ఇంత వాస్తవంగా, బాధ్యతాయుతంగా గ్రహించిన వ్యక్తి వైదేహి జీవితంలో ప్రవేశించినందుకు ఆమెను మనసులోనే అభినందించేను

కాని, ఏవిధంగా నేను వ్యూహంలోనికి ప్రవేశించడమో నిర్ణయించుకోలేకపోయాను మన స్ఫూర్తిగా ప్రయత్నిస్తే ఈ సత్కార్యాన్ని సాధించవచ్చుననే నమ్మకం మాత్రం కలిగింది

'నేను ప్రయత్నిస్తాను ఒకవేళ నా ప్రయత్నం సఫలం కాకపోతే ఏం చేస్తావ్ !' అసంకల్పితమైన ప్రశ్నను వేసేను ఎందుకు వేసేనో తెలియదు ఇన్నేళ్ల అనుభవం వేయించి ఉంటుంది ఆ ప్రశ్నను

'తప్పకుండా సఫలం అవుతుంది మాస్టారూ నాకు నమ్మకముంది' దృఢంగా పలికేడు శ్రీధర్ వైదేహి కళ్లలో ఆనందం తొణికిసలాడింది ఇద్దరూ లేచి ఒకేసారి నమస్కరించేరు వారిని దీవిస్తూ అవ్యక్తానుభూతిని పొందేను

* * *

అనుకున్నవన్నీ జరుగుతూంటే మానవునిలో వ్యూహశక్తి నశించిపోతుందేమో ! మానవునికి కల అన్నవే రావేమో ! ఒక విధంగా జీవితమే నిస్సారమైపోతుందేమో

ఆరోజు వైదేహి తండ్రిని కలుసుకున్నాను నేను కబురు పంపగా ఆయనే వచ్చేడు.

కుశలప్రశ్నలు జరిగిన తరువాత అసలు విషయం ప్రస్తావించేను జరిగిన ఉదంతమంతా వివరించే సహసం నాలో లేదు

'చూడండి మాస్టారూ, మనిషి అన్నవాడికి కోరికలుండడం తప్పు కాదనుకుంటాను వాటిని సాధించడానికి ప్రయత్నించడంలోనే మనిషికి ఆనందంలేదు. సాధించి అనుభవించడం మనిషి యొక్క ధ్యేయం ఒక చిన్న తాత్కాలిక పరివర్తన కోసం ఇంకొకరి ఆశావృక్షాన్నే కూలద్రోసుకోమనడం భావ్యంకాదనుకుంటాను'

'అదికాదు ఆ ఆశావృక్షానికి జీవనాధారమైన మూలముయొక్క మంచి చెడ్డలు కూడా మనము ఉంచుకోడం మంచిదనుకుంటాను'


'వృక్షముయొక్క మంచిచెడ్డలు నారుపోసి నీరుపోసి పెంచి పెద్దచేసిన తోటమాలికే బోధించడం . హుఁ' ఆయన నవ్విన ఆ నవ్వు ఈనాడు కూడా చెవులలో ధ్వనిస్తోంది నిరుత్తరుడినైపోయేను కొంత తడవు 'అంత బాధ్యతారహితంగా నేను మాట్లాడుతున్నా ననుకోకండి ఒక వ్యక్తికి ఇద్దరు, ముగ్గురు పిల్లలకే తండ్రి అయ్యే అవకాశం లభిస్తుంది కాని ఉపాధ్యాయునికి కొన్ని తరాల భవితవ్యానికి పితృత్వం వహించే అవకాశం, బాధ్యతా ఉంటాయన్న సంగతి మీకు నివేదిస్తున్నాను నా వయసును చూచైనా నేని విషయంలో జోక్యం కలిగించుకొనడం 'సదుద్దేశ్యంతోనే' అన్న భావన మీకు కలిగితే నేను ధన్యుణ్ని వైదేహి మీకు ఎంతో నాకూ అంతే అంతేకాదు స్థిరమైన వ్యక్తిత్వం ఏర్పడే ఈ సమయంలో ఆమెతో నాకున్న సాన్నిహిత్యం మీకు లేదని నిశ్చయంగా చెప్పగలను ఆమెను అర్థంచేసుకున్నాను పైగా అబ్బాయి శ్రీధర్‌ని కూడా తరచి తరచి పరీక్షించేను. మీ అమ్మాయి సుఖంకోరే వానిగా నేను మీకు ఈ సలహా నిస్తున్నాను'

'జీవితమంతా వడ్డించిన విస్తరిగా గడచే మీకు అంతా సుఖంగానే కనిపిస్తుందిమాస్టారూ కాని మీరలా కాదు ఆ విషయం నన్నడగండి బ్రతుకంతా మొట్టికాయలతో గడచిన నాకు మిగిలినది ఈ ఆశాకిరణం మాత్రమే ఎంతో ఆప్యాయంగా పెంచుకొన్న వృక్షం— ఫలమియబోతోంది అటువంటి సమయంలో నేను దానికి నీళ్ళు వదులుకోలేను మాస్టారూ అంత త్యాగబుద్ధి నాలో లేదు నేను కేవలం సామాన్య మానవుడిని మాస్టారూ అంతకన్న, ఒక సాధారణమైన తండ్రిని మాస్టారూ' ఆయన స్వరంలో జీర ధ్వనించింది

ఎవరి దృక్పథాలలో వారు సవ్యంగానే ఆలోచించేరు ఈ దృక్పథాలు ఎక్కడా ఏకీభవించక పోవడమే విచారకరమైన విషయం ఇంతవరకు ఏ సమస్యను సాధించడంలోనూ ఇంత అసఫలుడిని కాలేదు ఇక ఏ విషయంలో ఓడిపోయి ఉన్నా ఇంత బాధపడి ఉండేవాడిని కాను ఈ ఓటమి ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందో అన్న ఆరాటం బయలుదేరింది నాలో

మరునాడు వైదేహి కాలేజికి రాలేదు శ్రీధర్ మాత్రం వచ్చేడు పాఠాలమీద ధ్యాస లేనట్లు అతని చూపులే చెప్పాయి వైదేహి తండ్రితో జరిగిన సంభాషణ తరువాత ఏం జరిగిందో ఊహించి వ్రాయాలే తప్ప కచ్చితంగా చెప్పలేను. ఊహాగానాలు సుఖసంఘటనోదంతానికే కాని, జటిలమైన వాస్తవ సమస్యల మధ్య ఇరికించడం సవ్యం కాదనుకుంటాను కాని ముందుకు సాగడానికి ఏదో ఒక ఆధారం అవసరం గనుక కొంత ఊహించి చెప్పక తప్పదు

నాతో మాట్లాడి వెళ్లిన తరువాత ఆయన వైదేహిని పెళ్లి విషయమై కదిపేరు తరువాత సంభాషణలూ సంఘర్షణలూ ఏమి జరిగినా మొత్తానికి ఆయన కృతకృత్యుడయ్యాడని తరువాత జరిగిన సంఘటనలవలన వూహిస్తున్నాను. అనేకమంది మనస్తత్వాలను అర్థంచేసుకున్నాననుకున్న నన్నే నిరుత్తరునిగా చేసివేశాడాయన అటువంటి



వాళ్ళకి తనకు పుట్టిన ఒక పసిగుడ్డును తొలగ తీయడం ఒక మహత్తర సమస్యేమీ అవుండదు. మొత్తానికి వైదేహి తండ్రి చెప్పినట్లు విన్నది. ప్రేమను త్యాగం చేసిందో, త్రుంచివేసిందో .... మొత్తానికి వదులుకుంది.

అది శ్రీధర్‌లో మరొక్క పరిణామానికి దారి తీసింది. అతడు మొదట గడిపిన జీవితం పునరావృతమైంది. జీవితమంటే నిర్లక్ష్యత మళ్ళీ ఏర్పడింది. కాని, ఈ నిర్లక్ష్యత ఆవేదనతో నిండినదని నేను దృఢంగా చెప్పగలను. ఎప్పుడూ పలుగురిని వెంట వేసుకు తిరిగినవాడు ఇప్పుడు ఒంటరితనాన్నే ఎంచుకున్నాడు. అన్ని విషయాలూ తనవే నన్నట్లు ప్రవర్తించిన అతనిలో నిర్లిప్తత వచ్చింది. క్లాసులకు వచ్చేవాడే కాని ఏవో ఆలోచనలలో మునిగి తేలుతూండేవాడు. ఒక్కొక్కసారి శూన్య దృష్టితో నన్ను చూచేవాడు. 'నా యీ స్థితికి నువ్వు కూడా బాధ్యుడివే' నన్నట్లు. ఓటమిని అంగీకరించి నా దృష్టులనే వేరొకవైపు త్రిప్పుకునేవాడిని.

ఈ సంఘటనలకు తట్టుకోగల ధైర్యం లేక కాబోలు, వైదేహి కొన్ని రోజులు కాలేజీకి రావడమే మానివేసింది. తరువాత వచ్చినప్పటికీ క్లాసులో వంచిన తల ఎత్తడం నేను చూడలేదు. రోజులు గడుస్తున్నాయి. శ్రీధర్‌ని తిరిగి ప్రపంచంలో పడేటట్లు చేయడానికి మార్గాలను అన్వేషిస్తూనే ఉన్నాను.

అంతలో వైదేహి వివాహం నిశ్చయమైంది. విదేశంనుండి వస్తూనే వివాహం చేసుకోమన్నట్లు ఆమె బావ వ్రాసేడట. విందుగా నవ్వుతూ ఈ వార్త చెప్పడానికి వచ్చేడు ఆమె తండ్రి.

'ఇక నా బాధ్యత తీరినట్లే మాస్టారూ. నేను విశ్రాంతిగా జీవితం నెట్టేస్తాను' అని తేలికపడిన హృదయంతో పలికేడు. శ్రీధర్ సంఘటన ఆయన మరచిపోయినట్లే అనిపించింది.

'శుభం కానివ్వండి' అనగల్గేను.

ఇది జరిగిన రెండవ రోజునే వూహించని విషయం జరిగింది. అన్ని రోజులనుండీ ఎవ్వరితోనూ మాట్లాడకుండా యాంత్రికంగా క్లాసులకు వచ్చి వెళ్ళే వైదేహి కాలేజీలోనే స్టాఫ్ రూంలో నన్ను కలిసింది.

'మాస్టారూ, మీరు నన్ను రక్షించాలి' అన్నది జీరపోయిన గొంతుతో. ఒకసారి ఆమె విషయంలో నేను పొందిన ఓటమి మనసులో చిటుక్కున కదిలింది.

'ఇక నేను చేయగలిగిన దేమిటమ్మా. నువ్వే పెళ్ళికి అంగీకరించేవు కదూ'.

'అవును మాస్టారూ. ఏ పరిస్థితులలో అంగీకరించేనో మీరు వూహించలేరు మాస్టారూ ?'

'మీ నాన్నగారి కోరిక తీర్చడానికేనా ?'

'కాదు' అంటే లోకమంతా హేళన చేస్తుంది మాస్టారూ'

'ఐతే ఇప్పుడు?'

'మీరు ఈ పెళ్ళి జరిగేటట్లు ఆశీర్వదించాలి మాస్టారూ. ఈ పెళ్ళి మీరు సహాయపడితేగాని కాదు'

'మీ నాన్నగారు స్వయంగా నిర్వహిస్తున్నదే కదూ. ఇంక నా సహాయ మెందుకు ?'

'ఇది చూడండి మాస్టారూ' అంటూ నాముందు ఒక కవరు ఉంచింది. అది వైదేహి పేర వచ్చిన రిజిస్టర్ కవరు.

'తెరచి చూడండి మాస్టారూ !' కవరు వెనుకకు త్రిప్పి చూసేను. శ్రీధర్ పేరు ఉంది. సంశయించేను.

'తెరచి చదవండి మాస్టారూ' పాలిపోతున్న ముఖంతో వణుకుతున్న పెదిమలతో పలికింది వైదేహి. ఉత్తరం పైకి తీసేను ......

“నువ్వు నన్ను మోసం చేసేవని నేనే అనవక్కర్లేదు. నీ అంతరాత్మ నీకే సాక్షి. దారీ తెన్నూ లేకుండా అలలలో పడి కొట్టుకుపోయే నావవంటి నా జీవితానికి చుక్కాని దొరికిందని ఊహించేను. కాని ఆ చుక్కాని నా నావను తిన్నగా సుడిలోనికే నడుపుతుందని వూహించలేకపోయేను. నీ తండ్రి కోసం నువ్వు త్యాగం చెయ్యవచ్చు. కాని, ఇందులో నన్ను యజ్ఞపశువును చేయడానికి నీకేమి అధికారం ఉంది ? నా జీవితంతోనే చెలగాట మాడడానికి సాహసించిన నీకు ప్రతిఫలం ముట్టచెబుతాను. నీవు వ్రాసిన ప్రేమలేఖలు నావద్ద ఉన్నాయన్న సంగతి మరచిపోకు. నీవు నిర్మించే నందన వనంలో నీ చేతి సమిధలే దావానలం రగుల్కొన చేస్తాయి సిద్ధపడిఉండు.’

మానవునికి సహజమైన ప్రతీకార వాంఛ చెలరేగింది శ్రీధర్‌లో. అతని నిర్లిప్తత, గంభీరత, పెనుతుపాను ముందు ప్రకృతిని ప్రతిబింబింప చేసేయి. ఏది చేయడానికైనా సంసిద్ధుడైనట్లు అతని ప్రవర్తన నెరిగిన నేను గ్రహించేను. ఎంతో అనుభవం పొందిన మా ముసలి రక్తంలో లేని సహసం కుర్రవాళ్ళలో ఉంటుందని ఎలా వూహించడం ?

'శ్రీధర్ అలాటిదేమీ చెయ్యడులే వైదేహి' కేవలం ధైర్యం చెప్పడానికి మాత్రమే అన్నాను.

'కాదు మాస్టారూ, అతని సంగతి నాకు తెలుసు. వూరకనే మాట్లాడేవాడుకాడతను' భయం ధ్వనించింది ఆమె కంఠంలో. నేను మౌనం వహించేను.

'మీరు శ్రీధర్‌కి నచ్చచెప్పండి మాస్టారూ ! నన్ను క్షమించమని వేడుకుంటున్నానని చెప్పండి మాస్టారూ !' ఆమె కళ్ళు వర్షిస్తున్నాయి.

'మీ సమస్యలు నన్ను చాలా ఇరుకున పెడుతున్నాయమ్మా. ముందు దృష్టి లేకుండా.....

'అవును మాస్టారూ, ఒప్పుకుంటున్నాను. కాని ఈ శిక్షను భరించలేను మాస్టారూ. బ్రతుకంతా చస్తూ ఉండడం బదులు ఒక్కసారిగా ....'

'చచ్చిపోతా నంటావు కదూ వైదేహి. తప్పు చేసి దానినుండి తప్పించుకుపోడానికి ఇంత పిరికి దారి అవలంభిస్తావని నే నూహించలేక పోతున్నాను. చివరకు మాద్వారా నువ్వు నేర్చిన చదువుకు నిష్కృతి అక్కడ అన్నమాట .....'

'అంతే మాస్టారూ. ఇంతవరకూ నేర్చినది నిత్య జీవితంలో ఎందుకు కొఱగాకుండా పోయింది. వాస్తవానికీ పుస్తకాలకూ మధ్య సహస్ర యోజనాల దూరముంది మాస్టారూ ఇది ఇలా జరగవలసినదే' నిశ్చలమైన కంఠంతో పలికింది

నిజమే ఇంతవరకూ విద్యలన్నీ మానవుని ధనార్జన చేసే యంత్రంగా మాత్రమే తయారు


ఉత్తమశ్రేణి సెక్స్ పుస్తకాలు

(పెద్దలకు మాత్రము)

సెక్స్ అట్లాస్ – 325 పటములు గలదు. రు. 5/– 88 పటములతో కోక్ శాస్త్రము రు. 5/– 100 పటములతో వైవాహిక జీవితం రు. 5/– రంగుల పడకగది ఫోటోలు 3 భాగములు రు. 6/– ప్రతి పుస్తకమునకు పోస్టేజి రు. 1–25 అదనం. ముందురగా పంపవలెను. వి. పి. పి. పద్ధతిలేదు.

ILFA BOOK DEPOT
(JDA) Rafat Ganj, Aligarh(UP)



ఉత్తమ చికిత్స

ఏకారణముల చేతనైనా దాంపత్య సౌఖ్యం అనుభవించ లేని వారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్ములను సంప్రదించండి :



డా. ఎ. పూర్ణచంద్రరావు,
N.D.F.N.F-U. (Ceylon) R.A.M.P.
సెక్సు స్పెషలిస్టు,
పూర్ణాపిక్చర్సువద్ద. గాంధినగరం, విజయవాడ-3



అతిమూత్ర రోగులందరికీ ఉచిత సలహా

మూత్రము ద్వారా చక్కెర వెలువడుట "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి. (Diabetes Mellitus) చక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అతిమూత్రవ్యాధి (Diabetes Insipidus) అనబడును. అమిత ఆకలి, దాహము, శరీరమంతా పోట్లు, బరువు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, దురద, మూత్రకోశము, కాలేయము బలహీనమగుట మున్నగునవి గూడ పొడసూపవచ్చును. వీటికి వెంటనే తగుచర్య తీసికొనకున్నచో దృష్టిమాంద్యము, నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక శ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారి తీయ వచ్చును. ఇటువంటి లక్షణములతో బాధపడుచున్న రోగులు, ఇన్‌జెక్షన్లు, కఠిన పత్యములు, ఉపవాసములు లేకుండ తమ వ్యాధిని నివారణ చేసుకొనుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మించిపోకముందే మాకు వ్రాయండి.

VENUS LABORATORIES (A. M.)
P. O. Box No 587 Calcutta-1.

...గ్రా వస్తున్నాయి కాని దైనందిన సమస్యలని ...ంర్కొని ధైర్యంగా మానవునిగా బ్రతికేటట్లు ...మలేక పోతున్నాయి. ఆమె వేసిన అపవాదు ...త్యమని ఏ ఉపాధ్యాయుడూ అనలేడు

'నా ప్రయత్నంపైన నీకు నమ్మకముంటే నేను ...కుండా ప్రయత్నిస్తాను కాని, ఒక్కమాట ...వ్వు నా కివ్వాలి'

'ఏమిటది మాస్టారూ!'

'పర్యవసాన మెలావున్నా నువ్వు జీవిత సమస్యల్ని ...ర్యంగా ఎదిరిస్తావని'

కొద్ది క్షణాలు గడిచేయి. ఏదో నిశ్చయానికి ...చ్చి 'అలాగే మాస్టారూ' అన్నది

తరువాత శ్రీధర్‌ను పిలిపించేను వచ్చి కూర్చు ...న్నడు.

'ఒకప్పుడు నువ్వు నన్ను అర్థించేవు, నేను ...యలేకపోయేను కాని, ఇప్పుడు నిన్ను నేను ...ర్థిస్తున్నాను చేస్తావా శ్రీధర్ ?'

'నేనూ ఏదీ మాట ఇవ్వలేను మాస్టారూ. నాలో ...సమర్థత అన్నది సమసిపోయింది'.

తప్పించుకున్నట్లు మాట్లాడేడు.

'నీ కోసం మనస్ఫూర్తిగా ప్రయత్నించిన నాకు ...వ్వు ఇచ్చే గురుదక్షిణ ఇదేనన్నమాట నువ్వు ...ర్లవచ్చు' అన్నాను శ్రీధర్ కదలలేదు.

'ఇన్నాళ్ళ నావద్ద చదువుకున్న తర్వాత కూడా ...లో ఈర్ష్య, పగ ఉన్నాయంటే అది నా చేతకాని ...నమే అనుకుంటాను.' అక్కసుతో అన్నాను—

'మాస్టారూ ! నేనూ మనిషినే మాస్టారూ ! ...లో కూడా ఉప్పూ కారం తిన్న రక్తముంది ...మాస్టారూ నేను చేయని తప్పిదానికి జీవితం ...నే వోటమి అంగీకరించమంటే ఎలాగు ...మాస్టారూ నిష్కారణంగా ఈ వికృతమైన పరిహాసా ...కి లొంగిపొమ్మంటే ఎలాగు మాస్టారూ ...బ్రతుకుతో ఇంత చెలగాట మాడవలసిన అవ ...రం ఆమె కేమిటి మాస్టారూ' ఒక్క శ్వాసలో ...ర్శించేడు శ్రీధర్

'ఆమె పరిస్థితిని అర్థంచేసుకున్నావా శ్రీధర్.'

'అర్థంచేసుకోవలసింది ఆమె మాస్టారూ ఏమీ ...లోచించకుండానే ముందు నన్ను అంగీకరించిం ...మిటి ?'

'అక్కడే ఆమె తప్పుచేసింది శ్రీధర్.'

'జీవితం తలక్రిందులవడానికి ఒక్క తప్పు ...లు మాస్టారూ ఆమె చేసిన తప్పుకు నే నెందుకు ...బాధపడాలి'

'జీవితాన్ని మరీ అంత వికృతంగా తీసుకోకు శ్రీధర్ జీవితమంటే అంత తేలికగా తలక్రిందు ...య్యే పేక మేడ కాదు ఒకవేళ అదే తప్పు ...వల్ల జరిగిఉంటే ఏం చేసేవాడివి ?'

'మాస్టారూ !'

'తప్పు లన్నవి మానవులు చెయ్యకపోతే ఎవరు చేస్తారు శ్రీధర్ ? మానవుని తప్పులను మానవుడే క్షమించకపోతే మరి జీవితానికి నిష్కృతి ఎక్కడ? ...మాత్రం సహనశీలత లేకపోయిన తరువాత మానవుడు నిముష నిముషానికి దానవునిగానే మారుతుంటాడు'

# వంయసభ

'నిత్యజీవితానికీ నీతి పారా...ూ ఎంతో దూరముందండి మాస్టారూ'

'అంగీకరిస్తున్నాను కాని, ఒకమాట అడుగుతాను నన్ను నీ తండ్రిగా అంగీకరించగలవా ?'

'ఆ అధికారం మీకు ఉండనే ఉంది మాస్టారూ.'

'కృతజ్ఞుణ్ణి. తండ్రిగా అడుగుతున్నాను అర్థిస్తున్నాను ఆమెను క్షమించమని నిన్ను కోరుకుంటున్నాను ఏమంటావ్ ?'

కొన్ని నిముషాలు మౌనంగా గడిచిపోయేయి

'ఇంత కఠోర అనుభవాన్ని ఒక్కసారి దిగ్మ్రింగలేను మాస్టారూ. కాని .. ప్రయత్నిస్తాను శాయశక్తులా ప్రయత్నిస్తాను మీకు మాట యిస్తున్నాను' వివర్ణమైన ముఖాన్ని పైకి ఎత్తుతూ పలికేడు శ్రీధర్

అస్త్రసన్యాసం చేసిన ద్రోణుడు జ్ఞప్తికి వచ్చేడు నాకు

నెమ్మదిగా బయటకు నడిచేడు శ్రీధర్.

విచిత్రంగా వైదేహి వివాహం వాయిదా పడింది. విదేశంనుండి వస్తున్న ఆమె బావ ప్రయాణం మూడు నెలలు వాయిదా పడడమే దీనికి కారణం అదీ మంచికే అనుకున్నాను అంతలో శ్రీధర్ మనసులో రేగుతున్న గాయం కూడా నయమవవచ్చు అనుకున్నాను

కాని, శ్రీధర్‌లో ఆ నిస్పృహ, నిర్లిప్తతతో కూడిన గంభీరం తగ్గినట్లు నేను గమనించలేకపోయేను నెమ్మదిగా రోజులు దొర్లిపోయేయి మూడు నెలలు గడిచేయి వైదేహికి కాబోయే భర్త తిరిగి వచ్చేడు. ఆహ్వానపత్రికతో సహా వచ్చేడు ఆమె తండ్రి తరువాత వైదేహి కూడా వచ్చి స్వయంగా ఆహ్వానించింది. క్లాసులో అందరికీ వైదేహి వివాహం సంగతి తెలిసింది.

మర్నాటినుండి నాకు శ్రీధర్ క్లాసులో కనిపించలేదు రెండు మూడు రోజులు గడిచేయి.

* * *

మళ్లీ ఈనాడు వైదేహి పిడుగులాటి వార్త తీసుకువచ్చింది.


శ్రీధర్ ఆమెకు మళ్లీ రిజిస్టర్డ్ లెటర్ వ్రాసేడు. దానిలో ఉండే విషయం ఆమె వెంటనే గ్రహించ గలిగింది అందుకనే రిజిస్టర్డ్ లెటర్‌ని వెనుకకు త్రిప్పిపంపించి వేసింది . 'శ్రీధర్ మరొక్క హెచ్చరిక ఇచ్చివుంటాడ'ని నేనుకూడా ఊహించేను.

చివరకు శ్రీధర్ తన కఠోర అనుభవాలను దిగమ్రింగలేక పోయేడన్నమాట. నా ప్రయత్నాలన్నీ వమ్మైపోయినట్లే జీవితంలో ఈ ఒక్క విద్యార్థిని త్రోవలో పెట్టలేకపోయినందుకు ఎలా దుఃఖించాలో తెలియలేదు. ఈ పరాజయంతో నాలో సహనం నశించింది శ్రీధర్ క్లాసులకు కూడా రావటం లేదు నన్ను చూడవలసి వస్తుందేమోనని.

చివరకు నేనే అతని ఇంటికి వెళ్లేను. నౌకరు నన్ను అతని గదికి నడిపించేడు గది గుమ్మం వద్దనే శ్రీధర్ కలుసుకున్నాడు మాసినగడ్డం, రేగిన తల, నలిగినదుస్తులూ అతని మానసిక దశను సూచిస్తున్నాయి లోపలకు వెళ్లి కూర్చున్నాం.

'వంట్లో బాగులేదా శ్రీధర్' నే ప్రశ్నించేను.

'వంట్లో బాగానే వుందండి' గర్వపు గంభీరత ధ్వనించింది.





## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టముగ. ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన విరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీర కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములోమీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1 25న పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి పి ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోగట్టా మీకు తృప్తిగ లేనిఎడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

**PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)**
P. B 86, JULLUNDUR CITY.







# మయసభ

'ఐతే మనసు బాగులేదా' నేను వ్యంగ్యత ధ్వనింప చేసేను

'ఆ ప్రశ్న మీరే వేస్తున్నారా మాస్టారూ?' ఆ గంభీరత ద్విగుణీకృతమైంది

'అవును ఈనాడు నీఇంటికి వచ్చి నిన్ను ప్రశ్నించవలసిన అగత్యం కలుగ చేసేవు కృతజ్ఞుణ్ణి'

'ఏమిటి మాస్టారూ మీరనేది?'

'వైదేహికి రిజిస్టర్డ్ లెటర్ మళ్లీ వ్రాసేవుట కదూ?' సూటిగా ప్రశ్నించేను

'అవును' ముక్తసరిగా జవాబిచ్చేడు నా మనసు దహించుకు పోయింది.

'చివరకు ఓడిపోయినది మీరెవ్వరూ కాదు శ్రీధర్! నేను మీరందరూ కలసి నన్ను ఓడించేరు శ్రీధర్ శ్రేయోభిలాషిగా ప్రేమాభిమానాలు చూపినందుకు నాకు తగిన ప్రతిఫలం ముట్ట చెప్పేవు శ్రీధర్!'

'మాస్టారూ'

'ఇంక నువ్వు అలా పిలవనక్కర్లేదు. గురువునైనా వచ్చి నిన్ను నేను అర్థించేను నా అర్థనను మన్నిస్తానని మాట ఇచ్చేవు విద్యార్థిమీద గురువుకుండే విశ్వాసంతో, కుమారుని మీద తండ్రికి ఉండే నమ్మకంతో నేను నిశ్చితంగా ఉన్నాను. చివరకు చేసినది ఇది మళ్లీ ఉత్తరం వ్రాసి, ఆమెను చిత్రవధ చేస్తున్నావు ఇంతకన్న తిన్నగా వెళ్లి గొంతు పిసికి చంపరాదూ' ఆవేశంతో గర్జించేను

'హుఁ' అని నిర్వేదమైన నవ్వు నవ్వి నన్ను సూటిగా చూసేడు కొన్నిక్షణాలు గడిచేయి

'బాబూ పోస్ట్ వచ్చింది మీసంతకం చేయించి తిరిగి తీసుకురమ్మన్నాడు పోస్ట్‌మేను' అంటూ ఒక కవరు తీసుకు వచ్చేడు నౌకరు

శ్రీధర్ కవరు తీసుకుని సంతకంచేసి కాగితాన్ని పంపివేసేడు ఆ పెద్ద కవరును తీక్షణంగా చూసేడు వైదేహికి వెళ్లిన కవరు అదే అని వెంటనే గ్రహించేను

'చివరకు మీరు కూడా ఇంతేనన్నమాట మాస్టారూ! ఇదిగో నేను వైదేహికి వ్రాసిన ఉత్తరం. మీరు తీసుకువెళ్లండి మాస్టారూ' అంటూ నామీదకు విసిరి మంచంమీద వాలిపోయేడు

ఆతృతగా కవరు చించేను

వదిలంగా కట్టబడిన మడిచిన కాగితాలు కొన్ని బయట పడ్డాయి. వాటి వెనుకనే ఇంకొక కాగితం వచ్చింది ..

"వైదేహికి,

ఈ హాలాహలాన్ని దిగమింగుతానని మాస్టారికి మాట ఇచ్చేను ప్రయత్నిస్తూనే ఉన్నాను కాని నీ ప్రేమలేఖలు నావద్ద ఉన్నంతకాలం ఈ గాయం రేగుతూనే ఉంటుంది ఎప్పుడైనా ప్రతీకారవాంఛ నాలో రగుల్కొనవచ్చు దానికి అవకాశం ఇవ్వకుండా నీ ప్రేమను నీకే తిరిగి అప్పజెప్పుతున్నాను. నీ వివాహానికి నా శుభాకాంక్షలు—శ్రీధర్"

నిరుత్తరుడనైపోయేను

'ఈసారి నిజంగా నేను ఓడిపోయేను శ్రీధర్, నన్ను క్షమించు' అని మాత్రం అనగల్గేను. ★